Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

దినపత్రిక

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 41 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 03 ఆగష్టు 2025

ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
దినపత్రిక
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

## దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం

## అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం

## పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు



**ఒంగోలు:** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల

మిగతా 2లో

## దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది: పవన్ కల్యాణ్



అమరావతి: ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయి ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చివేతల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలి" అని అన్నారు."కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది.

## అభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోంది



మంగళగిరి: అభివృద్ధిలో ఏపీ ప్రభుత్వం దూసుకుపోతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇవాళ రాష్ట్రానికి శుభదినమని చెప్పారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని, అదే రోజు రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నామన్నారు."రోడ్ల బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లకు తీసుకెళ్లిన ఘనత గడ్కరీదే. ఆయన చొరవతోనే రోజుకు దేశవ్యాప్తంగా 30 కి.మీ హైవే నిర్మాణం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కుకు కేంద్రం అండగా నిలబడింది. విశాఖ రైల్వే జోన్‌కు అడుగులు వేగంగా పడుతున్నాయి. గతంలో చేయలేని అభివృద్ధిని ఇవాళ ఎలా చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. రాష్ట్ర భవిష్యత్‌ను తొక్కుకుంటూ వెళ్లే నాయకులతో జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. మొక్క నాటి పెద్దదై ఫలాలు ఇచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

## 13న అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి భూమిపూజ



అమరావతి: మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు.

## దేశంలో నీటి కొరత లేదు.. నిర్వహణే సమస్య: నితిన్ గడ్కరీ



మంగళగిరి: దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు."ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయి. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పూర్, జబల్‌పూర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం..ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారు. ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య. అందుకే రాష్ట్రాల మధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం" అని గడ్కరీ అన్నారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి



మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి

రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు- చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం. రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరంక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు



హైదరాబాద్: రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. ఢిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

వారణాసి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ

భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

పాట్నా: బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ



హైదరాబాద్: ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్



న్యూఢిల్లీ: మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.

ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.

ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

న్యూఢిల్లీ: దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని

చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోదీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు.

# బాలికల కోసం కుట్టు మిషన్ అందజేత..!

**వడ్డెమాన్ జడ్పీ పాఠశాలకు రెండు కంప్యూటర్ల వితరణ.**

**సరస్వతి విగ్రహం కు పది వేలు విరాళం**

**సన్మాన కార్యక్రమానికి హాజరైన ఎంఈవోలు**

**బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 2 -:**





మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం రెండు కంప్యూటర్లను మరియు కుట్టు మిషను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా మరియు ఇంచార్జ్ ఉపాధ్యాయుడు అల్లి హుస్సేన్ కి ఇటీవల బదిలీపై వెళ్లిన గణిత ఉపాధ్యాయుడు డి .ఈశ్వరయ్య అందజేశారు.రెండు కంప్యూటర్లు , కుట్టు మిషన్ దుస్తులు మరియు కుట్టుకు అవసరమైన వస్తువులను అందచేయుటకు సహకరించిన నందికొట్కూరు కోట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి .ఈశ్వరయ్య ను పగిడ్యాల మండల ఎంఈఓ సుభాన్ మరియు నందికొట్కూరు మండలం ఎంఈఓ రామిరెడ్డి లు అభినందించి ఆయనను పూలమాలవేసి సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో నందికొట్కూరు ఎం.ఈ.ఓ రామిరెడ్డి మాట్లాడుతూ దాతలు కుట్టు మిషన్ ,కంప్యూటర్లు వస్తువులు పాఠశాలకు వితరణ చేయడానికి తోడ్పాటు అందించిన గణిత ఉపాధ్యాయుడి సేవలు అభినందనీయమని, వీటిని విద్యార్థులు చక్కగా వినియోగించుకొని అభివృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం పగిడ్యాల ఎం.ఈ.ఓ సుభాన్ మాట్లాడుతూ దాతల సేవలు ఎనలేనివని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాలకు రెండు కంప్యూటర్లను మరియు కుట్టు మిషను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా మరియు ఇంచార్జ్ ఉపాధ్యాయుడు అల్లి హుస్సేన్ కి అందజేశారు. అనంతరం ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు రఫీ అహ్మద్ మరియు ఈశ్వరయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయంగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించారు. గత సంవత్సరము పబ్లిక్ పరీక్షలు అత్యధిక మార్కులు సాధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రవేశం పొందిన చిరంజీవి జస్వంత్ కు గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య రూ.516 లను ప్రోత్సాహ బహుమతి ని తల్లిదండ్రులకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు సి.పి.ఎం. నాయకులు జే.ఎన్. శేషయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అహమ్మద్ హుస్సేన్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ పోచ నాగిరెడ్డి , పాఠశాల కమిటీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పన్ను లక్ష్యాలను త్వరగా పూర్తి చేయండి: తహసిల్దార్ వెంకటలక్ష్మి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 2**

ప్రతి గ్రామంలో నీటి పన్ను లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని సి.బెళగల్ తహసిల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. శనివారం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో సచివాలయం 2ను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని రైతుల సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులు పోలకల్ గ్రామంలో ఎక్కువ మంది రైతులకు ఉమ్మడి ఎల్పీఎం ఖాతాలు ఉన్నాయని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహసిల్దార్ని కోరారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఉమ్మడి ఎల్పిఎం ఖాతాల సమస్యను తమ దృష్టికి తీసుకువెస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకంకు అర్హత ఉండి డబ్బులు జమకాని రైతులు రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే మరల అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తు చేస్తామని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రతి రైతు నీటి పన్ను చెల్లించాలని తెలిపారు. అనంతరం ప్రతి గ్రామంలో దళితులకు వేరేగా స్మశాన వాటికలు ఉన్నాయా, లేదా అందరికీ కలిసి ఒకే స్మశాన వాటిక ఉందా అని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రఫీ, తిమ్మన్న పంచాయతీ కార్యదర్శి మనోహర్, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని వైసీపీ.. గిత్త

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.**

**రైతు లేనిదే రాజ్యం లేదు.**


**రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.**

**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 2:**








రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని రైతు లేనిదే రాజ్యం లేదని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.స్థానిక మార్కెట్ యార్డు లో శనివారం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో సుమారు 36,734 మంది రైతుల కుటుంబాలకు రూ. 25.14 కోట్లు అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి తో పాటు, పేదలు, రైతులు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వ సహాయం రైతుల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తోంది.

రైతుల సంక్షేమానికి అనేకమంది నాయకులు మాటలకే పరిమితమవుతుంటే, ఈ ప్రభుత్వం మాటలకు కట్టుబడి, చేతల్లో మార్పు చూపుతోందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా పంటల సాగుకు, ఎరువులు, విత్తనాలు, సాగునీరు, నూతన సాంకేతికత వంటి అంశాల్లో ప్రభుత్వం విస్తృతంగా సహకరిస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తుందని తెలిపారు.రైతు లేనిదే రాజ్యం లేదు రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం కింద తొలివిడతగా ఒక్కొక్క రైతుకు రూ.7,000 సాయం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కూడా అమలు చేయనున్నామన్నారు .ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారు. వైసీపీ నేతలు బినామీ పేరులతో ట్రాక్టర్లు, జేసీబీ లు కొనుగోలు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. రైతులకు సరిపడ ఎరువులు ఉన్నాయి. రైతులు ఆందోళన చెందవద్దన్నారు. జూలై లోనే సాగునీటి ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు విడుదల చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదన్నారు.అనంతరం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత సంబంధించిన రూ. 25 కోట్ల14 లక్షలు మెగా చెక్కును రైతులకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి సబిహా పర్వీన్, ఆర్డీఓ నాగజ్యోతి, నందికొట్కూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాద్ రెడ్డి, ఏడీఏ గిరీష్, తహసీల్దార్ శ్రీనివాసులు, శివరాముడు, చంద్రశేఖర్ నాయక్, సుభద్రమ్మ, ఉమా రాణి, మున్సిపల్ కౌన్సిలర్లు జాకీర్ హుసేన్, భాస్కర్ రెడ్డి, కేసి కాలువ డీసి చైర్మన్ పరమేశ్వర రెడ్డి, సహకార పరపతి సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మూర్తు జావలి, వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, మండల వ్యవసాయ అధికారులు షేక్షావలి, కృష్ణా రెడ్డి, పణిశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు కాతా రమేష్ రెడ్డి, మద్దూరు హరిసర్వోత్తమ్మ రెడ్డి, నారపు రెడ్డి, లింగస్వామి గౌడ్, బిజెపి నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాగలూటి నాపరాతి గనుల్లో జీలటెన్ స్టిక్స్113లభ్యం...!

**- మిడుతూరు ఎస్ఐ ఓబులేష్**

**- పేలుళ్లకు భయాందోళనకు గురవుతున్న ప్రజలు**

**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు..02-:**





మిడుతూరు మండల పరిధిలోని నాగులుటి గ్రామంలో 113 జిలేబిషన్ సిక్స్ లభ్యమైనట్లు ఎస్పై ఓబులేసు తెలిపారు ఎస్పై తెలిపిన వివరాల మేరకు అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాకు సూర్యపేటకు చెందినచెందిన రాజశేఖర్ అనే వ్యక్తి,నాగలూటిగ్రామానికి అత్యంత సమీపంలో నాపరాతిగనుల్లో బ్లాస్టింగ్ చేస్తుండగా ఎస్పై ఓబులేష్ కు తెలిసిన సమాచారం మేరకు వెళ్లి ట్రాక్టర్ కంప్రేసర్ వాహనాన్ని, స113 జిలేటెన్ స్టిక్స్లు ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్పై ఓబులేసు తెలిపారు అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేయవద్దని హెచ్చరించిన గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పై తెలిపారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 02.**



తిరుమల శ్రీవారిని శనివారం ఉదయం వి ఐ పీ విరామ సమయంలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం తో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాల భద్రతపై సన్నాహక సమావేశం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 02.**





ఈ ఏడాది సెప్టంబర్ 24 నుండి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో టీటీడీ సీవీ%ఽ%ఎస్వో శ్రీ మురళీకృష్ణ విజిలెన్స్, ఫైర్, ఎస్పీఎఫ్ అధికారులతో తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తిరుమలలోని ప్రతి ప్రాంతంపై నిఘా ఉంచుతూ టెక్నాలజీని వినియోగించి భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు సీఎం పట్టు వస్త్రాల సమర్పణ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య రోజులైన పెద్దశేష వాహనం, గరుడ వాహనం, రథోత్సవం, చక్రస్నానం రోజుల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.వాహన సేవలను తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాలరీలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ప్రణాళికాబద్ధంగా రూపొందించాలని చెప్పారు. బ్రహ్మోత్సవ రోజుల్లో వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ లు ఏర్పాటు చేయాలని సంబంధిత విజిలెన్స్, సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో టీటీడీ వీజీవోలు శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 10133 రైతులకు లబ్ధి: ఏ.ఓ మల్లేష్ కుమార్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 2**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద సి.బెళగల్ మండలంలోని 10133 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. సి.బెళగల్ మండలానికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ఆరు కోట్ల 51 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద రైతులకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం అర్హత కలిగిన ప్రతి రైతుకు 20వేల రూపాయలను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు.శనివారం మొదట విడత పీఎం కిసాన్ 2000 రూపాయలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఐదు వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసిందని తెలిపారు. అలాగే కౌలు రైతులకు కూడా త్వరలో ఈ పంట నమోదు అయిపోయిన వెంటనే వారికి కూడా రెండు విడతల్లో అన్నదాత సుఖీభవ, పి.ఎం కిసాన్ డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయులకు అలర్ట్..

## వారం రోజుల వ్యవధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పూర్తి స్థాయిలో అమలు

తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో పారదృకత పెంచేందుకు.. విధులకు ఆలస్యంగా రావడం, దుమ్మాలు కొట్టే ఉపాధ్యాయులకు చెక్ పెట్టడం కోసం ప్రభుత్వం కొత్త రూల్ అమలు చేయనుంది. టీచర్ల హాజరు నమోదు కోసం ఫేస్ రికగ్నేషన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆగస్టు 1 నుంచి ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభమై, వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లోనూ ఈ విధానం అమలు కానుంది. ఇకపై ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణ నుంచే ఉదయం, సాయంత్రం హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే విద్యార్థుల హాజరుకు సంబంధించి ఈ విధానం అమలవుతోంది.

సర్కార్ బడుల్లో విధులకు దుమ్మా కొట్టడం.. ఆలస్యంగా వచ్చే టీచర్లకు భారీ షాకిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రెడీ అయ్యింది. టీచర్ల హాజరుకు సంబంధించి ప్రభుత్వం కొత్త సిస్టమ్‌ను అమలు చేయనుంది. అదే ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ విధానం(ఎఫ్ఆర్ఎస్). ఆగస్టు 1నుంచి సర్కార్ బడుల్లో దీన్ని అమల్లోకి తీసుకువస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారదర్శకతకు పెద్ద పీట వేసేందుకు తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. దీని అమలుకు సంబంధించి.. ఇప్పటికే జిల్లా విద్యాశాఖాధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 1 నుంచి ఇది ఎంపిక చేసిన పాఠశాలల్లోనే అమల్లోకి వస్తుండగా.. వారం రోజుల వ్యవధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పూర్తి స్థాయిలో అమలు చేయనున్నారు.

ఈ విధానంలో.. ఉపాధ్యాయులు పని చేస్తున్న పాఠశాల ప్రాంగణం నుంచే వారి హాజరు వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం జియో కోఆర్డినేట్ అటెండెన్స్ అమలు కానుంది. దీనిలో భాగంగా టీచర్లు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్కూల్ ఆవరణ నుంచే లాగిన్, లాగౌట్ అవుతూ.. హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల తరచుగా స్కూళ్లకు దుమ్మాలు కొట్టే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం లభించనుంది. ఇప్పటికే విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ హాజరు ప్రక్రియ అమలవుతుండగా నేటి నుంచి టీచర్లకు కూడా ఇదే విధానంలో హాజరు ప్రక్రియ అమలు కానున్నది.

సర్కార్ బడిలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కొత్తగా రూపొందించిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నారు. దీని వల్ల ఆ రోజు క్లాస్‌కి ఎంత మంది విద్యార్థులు వచ్చారు.. మొత్తం పాఠశాలకు ఎంత మంది హాజరయ్యారు.. ఏ సమయంలో హాజరు తీశారు అనే వివరాలు నేరుగా ప్రభుత్వానికే తెలియనున్నవి. ఈ విధానం అమలు వల్ల మధ్యాహ్న భోజనం నిర్వహణ పారదర్శకంగా అమలు కొనసాగుతుంది.

ఇటీవల ఇదే యాప్‌లో స్టాఫ్ అనే విభాగాన్ని యాడ్ చేసి.. కొద్దిరోజుల పాటు ట్రయల్ నిర్వహించారు. ఇక ఆగస్టు 1నుంచి టీచర్లకు కూడా ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని ఆదేశాలు రావడంతో విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ విధానంలో ప్రతి టీచర్ పాఠశాలకు వచ్చినప్పుడు.. తిరిగి వెళ్లేటప్పుడు తప్పకుండా ముఖం ఆధారంగా హాజరు నమోదు చేయాలి. దీని వల్ల టీచర్ల హాజరు మెరగవుతుందని భావిస్తున్నారు. నేటి నుంచి అనగా ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానుంది.


# 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలంటూ ప్రభుత్వానికి లేఖ



తెలంగాణ: కేంద్రం ఓబీసీ జాబితాలో 40 కులాలను చేర్చాలంటూ రాష్ట్రం బీసీ కమిషన్ ఛైర్మన్.. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం చర్చనీయాంశమైంది. మరి దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. అలానే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం అవుతుందా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రాలేదు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల అంశంపై వాడీవేడి చర్చ సాగుతోంది. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. రూపొందించిన బిల్లులను తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాల కోసం పెంచిన రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ దిశగా పంచాయతీరాజ్ చట్టం, 2018కి సవరణలు చేయాలని నిర్ణయించి.. తగిన ఆర్డినెన్సు ముసాయిదాను సిద్ధం చేసింది. దీన్ని గవర్నర్ ఆమోదం కోసం పంపారు.

బీసీల రిజర్వేషన్ అంశం ఓ కొలిక్కి వస్తే.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు మార్గం సుగమం అవుతోంది. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్లపై కేంద్రం, రాష్ట్రంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే.. మరో 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సంచలనంగా మారింది. తెలంగాణంలో అదనంగా ఉన్న 40 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలంటూ బీసీ కమిషన్ ఛైర్మన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సంచలనంగా మారింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయిన తర్వాత రాష్ట్ర బీసీ జాబితాలో 112 కులాలు ఉండేవని బీసీ కమిషన్ ఛైర్మన్ తెలిపారు. అయితే 2016లో కేంద్రం విడుదల చేసిన ఓబీసీ జాబితాలో మాత్రం 90 కులాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ఆ తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం.. మరో 17 కులాలను బీసీ జాబితాలో చేర్చింది. దీంతో తెలంగాణలో మొత్తం బీసీ కులాల సంఖ్య 130కి చేరాయని తెలిపారు. అయినా ఇప్పటికి కూడా కేంద్ర ఓబీసీ జాబితాలో 90 కులాలే ఉన్నాయని... మిగతా ఈ 40 కులాలను ఇంకా చేర్చలేదని ఆయన వెల్లడించారు.

ఈ క్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ గురువారం కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత మంత్రి వీరేంద్ర కుమార్‌కు లేఖ రాశారు. ఈ 40 కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. కొత్త కులాల చేర్పు అంశంపై.. రాష్ట్ర ప్రభుత్వం 2016 నుంచి కేంద్రాన్ని కోరుతోందని గుర్తు చేశారు. గతంలో 2021 డిసెంబర్‌లో, 2023 సెప్టెంబర్‌లో జాతీయ బీసీ కమిషన్ విచారణలు జరిగాయని.. అయినా కేంద్రం ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. తెలంగాణలో కొన్ని రోజుల క్రితం 26 కులాలను బీసీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ తెర మీదకు వచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ కులాల జాబితా నుండి తొలగించిన 26 కులాలపై.. బీసీ కమిషన్ చేపట్టిన విచారణ చేపట్టడంతో ఈ అంశం తెర మీదకు వచ్చింది. రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితా నుంచి కొన్ని కులాల తొలగింపు అంశంలో.. బీసీ కమిషన్ బహిరంగ విచారణను నిర్వహించింది.




# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజనులకు సీట్లు..

హైదరాబాద్: హైదరాబాద్‌లో బెస్ట్ స్కూల్ అంటే అందరికి ముందుగా గుర్తుకు వచ్చేది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ . ప్రస్తుతం సమాజంలో ఉన్న ఎందరో సినీ, రాజకీయ, ఇతర రంగాలకు చెందిన సెలబ్రిటీలు.. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివిన వారే. దీనిలో సీటు సంపాదించడం అంత తేలిక కాదు. అయితే ఇది కార్పొరేట్ స్కూల్ అయినప్పటికీ.. బలహీన వర్గాల వారి పిల్లలకు కూడా అడ్మిషన్లు ఇస్తుంది. దీనిలో భాగంగా బేగంపేట, రామంతాపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 2025-25 సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ప్రవేశానికి గిరిజన పిల్లల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆర్.కోటాజి గురువారం ప్రకటించారు.

ఈ కోటాలో మొత్తం ఆరు సీట్లు ఉండగా.. బాలురకు 4, బాలికలకు 2 సీట్లు కేటాయించినట్లు ఆర్ కోటాజి తెలిపారు. ఇందులో ఉపకులాల వారీగా విభజిస్తే.. లంబాడాలకు 2, ఎరుకలకు 1, ఇతర గిరిజన తెగలకు 3 సీట్లను రిజర్వ్ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక లాటరీ పద్దతి ద్వారా జరుగుతుందని తెలిపారు.

**అర్హులు, దరఖాస్తు విధానం..**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సీటు పొందాలనుకునే వారు హైదరాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలి. అలానే దరఖాస్తు చేసే చిన్నారి 2018 జూన్ 1 నుంచి 2019 మే 31 మధ్య జన్మించి ఉండాలి. అభ్యర్థుల తల్లిదండ్రుల ఏడాది ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. దీనికి దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు.. ఈ నెల 8 లోపు లక్డికాపూల్‌లోని కలెక్టరేట్‌లో అప్లికేషన్లు ఇవ్వాలని కోటాజి వెల్లడించారు.

అలాగే ఎస్సీ కులాల వారు కూడా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి అడ్మిషన్ల దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వీరు నాంపల్లి చంద్ర విహార్‌లోని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఆఫీసులో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు త్వరపడాలని.. విద్యార్థుల ఎంపిక లాటరీ పద్దతిలో జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే రేవంత్ సర్కార్.. బేగంపేట, రామంతా పూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్‌లో అడ్మిషన్స్ పొందే గిరిజన విద్యార్థులకు రెండు హాస్టళ్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. బేగంపేట, రామంతాపూర్ రెండు చోట్ల ఒక్కోటి చొప్పున బాల బాలికలకు వేరు వేరుగా ఈ హాస్టళ్లు నిర్మిస్తున్నారు. అది కూడా వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో హాస్టల్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం కోటిన్నర రూపాయల వరకు ఖర్చు చేయనుంది.

# హైవే విస్తరణకు ప్రతిపాదనలు..

తెలంగాణ: రోడ్డు మార్గాల అభివృద్ధిలో భాగంగా, గండి మైసమ్మ నుండి మెదక్ వరకు ఉన్న 675డీ జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు అధికారులు. ప్రస్తుతం రెండు లేన్లుగా ఉన్న ఈ హైవేని ఫోర్ లేన్‌గా విస్తరిస్తే.. ఈ మార్గంలో రద్దీ తగ్గడమే కాకుండా ప్రమాదాలు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు.రద్దీని దృష్టిలో పెట్టుకుని పలు జిల్లాల్లో హైవేలను విస్తరించడం, బైపాస్ రోడ్ల నిర్మాణం, కొన్నింటిని ఫోర్ లేన్లుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈక్రమంలో తాజాగా ఓ జిల్లాలోని హైవే విస్తరణకు ప్రతిపాదనలు చేశారు. దీన్ని ఫోర్ లేన్‌గా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం టూ లేన్‌గా ఉన్న నేషనల్ హైవే 675డీ ని ఫోర్ లేన్‌గా విస్తరించేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. హైదరాబాద్ శివారు గండి మైసమ్మ నుంచి మెదక్ వరకు 4 లేన్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు చేశారు. త్వరలోనే దీని విస్తరణ పనులకు కేంద్రం నుంచి ఆమోదం వస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావ్ ప్రకటించారు.

హైవేని విస్తరించడంతో పాటుగా, బైపాస్ రోడ్డుకు ఆమోదం లభించి.. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే ఈ మార్గంలో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందంటున్నారు. హైద్రాబాద్ బాలానగర్ నుంచి నర్సాపూర్ మీదుగా మెదక్ టౌన్‌కి గతంలో సింగి ల్ రోడ్డే ఉండేది. అయితే ఈ మార్గంలో వాహనాల సంఖ్య పెరగడంతో స్టేట్‌హైవేగా ఉన్న ఈ రోడ్డును 2017-18లో నేషనల్ హైవేగా మార్చారు. అయితే మెదక్ జిల్లాలో పర్యాక ప్రాంతాలు ఎక్కువగా ఉండటం.. పక్కనే బోధన్, బాన్సువాడ డిపోల ఆర్టీసీ బస్సులు అధికంగా ఈ రూట్లోనే రాకపోకలు సాగిస్తుండ టంతో రద్దీ విపరీతంగా పెరిగింది. పైగా దీన్ని కొంత మేర మాత్రమే 4 లేన్ రోడ్డుగా విస్తరించి, డివైడర్ ఏర్పాటు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేసిన అధికారులు..

తెలంగాణ: ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఒకేసారి పెద్ద సంఖ్యలో గృహ ప్రవేశం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. అధికారులు 1,950 మంది ఇందిరమ్మ ఇళ్లను రద్దు చేశారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని చోట్ల అనర్హులకు ఇళ్లు దక్కుతు న్నాయి. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న తప్పులతో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నట్లు అధికారులు గుర్తించారు. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఇందిరమ్మ ఇళ్లు పొందినట్లు వెల్లడైంది. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత.. మొదటి విడతలో భాగంగా రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ 1,950 మంది అనర్హులను గుర్తించారు. దీనిపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ.. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇండ్లను రద్దు చేసి.. వీరికి బదులు కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు బాధ్యులైన సెక్రటరీలను సస్పెండ్ చేశాలని తెలిపారు. ఈ పథ కానికి సంబందించి మొదడి విడతలో.. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని ఏండీ గౌతమ్ తెలిపారు. తనిఖీల్లో అనర్హులుగా గుర్తించిన ఈ 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి.. బేస్‌మెంట్ వరకు నిర్మించి వదిలేసిన వారని తెలిపారు. పంచా యతీ సెక్రటరీలు వీరి ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దశల వారీగా పలువురు అధికారులు.. ఆపై కలెక్టర్ ఆమోదం తెలిపిన తర్వాతే లబ్ధి దారులకు బిల్లలు చెల్లి స్తున్నామని అన్నారు. అయినప్పటికీ కొన్ని చోట్ల తప్పులు జరిగి.. అనర్హులు కూడా ఇళ్లు పొందారని వెల్లడించారు.

# పగలు రూ.50.. రాత్రి రూ.100..

తెలంగాణ: ఆర్టీసీ ప్రయాణికులకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో బస్సుల్లో ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రాత్రిపూట ప్రయాణించేవారికి రూ.100, పగటిపూట ప్రయాణించేవారికి రూ.50 చొప్పున ఛార్జీలు పెరిగాయి. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ఈ పెరిగిన ఛార్జీలు వర్తించనున్నవి. ఇదివరకే బస్ పాస్ ఛార్జీలను పెంచిన ఆర్టీసీ, ఇప్పుడు పుష్పక్ బస్సుల్లోనూ పెంచడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా ఈ ధరల పెంపు గురించి ఆర్టీసీ నుంచి ఉలాంటి ప్రకటన లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఆ బస్సుల్లో ఛార్జీల పెంపు..**

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ వరుస షాకులిస్తుంది. కొన్ని రోజుల క్రితమే బస్ పాస్ ఛార్జీలను పెంచింది. వీటిని 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచుతూ నిర్ణయం తీసుకుని సామాన్యుల జేబుకు చిల్లు పెట్టింది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో బస్ పాస్ కోసం సామాన్యులు సుమారు 2 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసినా లాభం లేకుండా పోయింది. బస్ పాస్ ఛార్జీల పెంపు నిర్ణయంపై ఆర్టీసీ వెనక్కి తగ్గలేదు. ఇదిలా ఉండగానే తాజాగా మరోసారి ఛార్జీల పెంపు నిర్ణయంతో వార్తల్లో నిలిచింది ఆర్టీసీ.

పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారికి టీజీఎస్ఆర్టీసీ భారీ షాక్ ఇచ్చింది. వీటిల్లో ప్రయాణించే వారి వద్ద నుంచి రాత్రిపూట రూ. 100, పగటి పూట రూ. 50 ఛార్జీలు పెంచి ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నట్లు తెలుస్తోంది. పుష్పక్ బస్సుల్లో సామాన్యులు ప్రయాణించారు. ఇవి నగరంలో పలు ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి ప్రయాణికులను చేర వేస్తాయి. అయితే తాజాగా ఈ పుష్పక్ బస్సుల్లో ఛార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే తెలంగాణ ఆర్టీసీ.. బస్ పాసుల ధరతో పాటు 24 టికెట్ ఛార్జీలు పెంచి ప్రయాణికులకు భారీ షాకిచ్చింది. ఇదిలా ఉండగా.. తాజాగా ఎయిర్‌పోర్టు రూట్లలో నడిచే పుష్పక్ బస్సులో ఏకంగా రూ. 100 పెంచి.. ప్రయాణికులను నిలువుదోపిడి చేస్తుంది. అది కూడా పగటి వేళ ఒక రకంగా.. రాత్రి పూట ఒకరకంగా ఛార్జీలు వసూలు చేస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారి వద్ద ఉదయం 6 నుంచి రాత్రి 9.55 గంటల వరకు రూ.350 ఛార్జీ వసూలు చేస్తున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పుష్పక్ బస్సుల్లో ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లేఒక్కో ప్రయాణికుడికి రూ. 450 ఛార్జీ వసూలు చేస్తున్నారు. పైగా ఈ పెంపు గురించి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఆర్టీసీ బస్ ఛార్జీలను పెంచుతోందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రయాణికులను ఆకర్షించడం కోసం టీజీఎస్ఆర్టీసీ పలు రూట్లలో టికెట్ ధరలపై డిస్కౌంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. హైదరాబ్బాద్ నుంచి బెంగళూరు, విజయవాడ మార్గాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. భాగ్యనగరం నుంచి విజయవాడ, బెంగళూరు రూట్లలో వెళ్లే బస్సు టికెట్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది.






# గ్రేటర్ వరంగల్ పరిధిలో కొత్త పార్కులు..

తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.

**స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..**

స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.

స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.

**గ్రేటర్ వరంగల్ ప్రణాళికలు..**

గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించున్నట్లు తెలుస్తోంది. నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింత గట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాం టి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుస రించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పా టుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.


# వర్సిటీకి మరో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు..

తెలంగాణ: ఈ సంవత్సరం ఇంజినీరింగ్ ప్రవేశాలు కోరుకునే విద్యార్థులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ప్రస్తుతం రాష్ట్రంలో మొదటి, రెండో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పూర్తవ్వగా.. ఎప్‌సెట్‌లో విద్యార్థులు సాధించిన ర్యాంకుల ఆధారంగా సీట్లను కేటాయించారు. తుది విడత కౌన్సెలింగ్ ఆగస్టు 5వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా.. దీని కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీనితో పాటు బీ కేటగిరీ సీట్లకు కూడా నోటిఫికేషన్ విడుదల కావడంతో వాటిలో చేరేందుకు కూడా విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు.

**తెలంగాణలో ఇంజినీరింగ్ సీట్ల సంఖ్య..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300కు పైగా ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల కింద నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి లెక్కల ప్రకారం, సుమారు 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇదిలా ఉండగా.. నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లిలో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఒక కొత్త ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన జీవో జారీ చేసింది. ఈ కొత్త కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) నుంచే తన కార్యకలాపాలను ప్రారంభిస్తుంది. ఇందులో 4 బీటెక్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు అనుమతిచ్చారు. ఆ కోర్సులు.. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ, డేటా సైన్స్.

ఈ ప్రతి కోర్సులోనూ 60 సీట్లు ఉంటాయి. దీనికి అదనంగా.. ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాల) కోటా కింద మరో 10 శాతం, అంటే 24 సీట్లు కలుస్తాయి.



# పులివెందుల టీడీపీ అభ్యర్థి ఎవరంటే.?

పులివెందుల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో రాజకీయం వేడెక్కింది. పులివెందుల జెడ్పీటీసీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. వైఎస్సార్ కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలు గడువు ఆగస్ట్ 1 (నేటితో) ముగియనుంది. ఇక పులివెందుల జెడ్పీటీసీ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకుని సొంత ఇలాఖాలో వైఎస్ జగన్‌కు షాకివ్వాలని టీడీపీ కూటమి భావిస్తోంది. ఈ ఉద్దేశంతోనే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న కూటమి.. అభ్యర్థిని కూడా స్ట్రాటజికల్‌గా బరిలోకి దింపింది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి ని బరిలోకి దింపారు. ఈ మేరకు.. శుక్రవారం మారెడ్డి లతారెడ్డి టీడీపీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు.

పులివెందుల జడ్పీటీసీగా ఉన్న మహేశ్వరరెడ్డి ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. దీంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీగా ఉన్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయన జడ్పీటీసీ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఒంటిమిట్టలోనూ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జూలై 30వ తేదీన రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. నామినేషన్ దాఖలుకు ఇవాళ్టితో గడువు ముగియనుంది. ఆగస్ట్ 2న నామినేషన్ల పరిశీలన, ఆగస్ట్ 5వ తేదీ వరకూ నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంది. ఆగస్ట్ 12వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ పోలింగ్ జరుగుతుంది. ఆగస్ట్ 14వ తేదీ ఓట్ల లెక్కింపు ఉంటుంది.

మరోవైపు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో జెడ్పీటీసీ ఉప ఎన్నికలు జరుగుతూ ఉండటం.. కూటమి పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవటంతో కడప రాజకీయం వేడెక్కింది. దీనికి తోడు కడప జిల్లాలో పాగా వేయాలనే ఉద్దేశంతో టీడీపీ ఉంది. ఇందులో భాగంగానే ఇటీవలే కడప వేదికగా మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇప్పుడు పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో బరిలోకి దిగుతోంది.

సాధారణంగా పదవిలో ఉండగా ఓ వ్యక్తి చనిపోయి ఉప ఎన్నిక వస్తే.. ఆ స్థానంలో చనిపోయిన వ్యక్తి కుటుంబసభ్యులు బరిలోకి దిగితే.. వేరే పార్టీలు పోటీకి దూరంగా ఉండే సంప్రదాయం ఉండేది. కానీ ఈసారి సంప్రదాయాన్ని పక్కనబెట్టి టీడీపీ తన అభ్యర్థిగా మారెడ్డి లతారెడ్డిని బరిలోకి దింపింది. అటు వైసీపీ అభ్యర్థిగా మహేశ్వర్ రెడ్డి కుమారుడు హేమంత్ కుమార్ పోటీ చేస్తున్నారు. దీంతో పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.

# నాలుగు లైన్లుగా.. గడ్కరీ గ్రీన్‌సిగ్నల్...

ఏపీ: ఆంధ్రప్రదేశ్ కేంద్రం నుంచి తీపికబురు వచ్చింది. ఉమ్మడి కృష్ణా జిల్లా కంకిపాడు నుంచి గుడివాడకు మధ్య 27 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే రాబోతోంది. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ హైవే కోసం రిక్వెస్ట్ చేయగా.. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద రూ.600 కోట్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విజయవాడ నుంచి గుడివాడ వెళ్లేవారికి ఈ హైవే చాలా కీలకం.. కేంద్రమంత్రి గడ్కరీకి ఓ నివేదికను అందజేసి.. ఈ హైవే ప్రాధన్యం గురించి వివరించారు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి. వెంటనే గడ్కరీ అంగీకారం తెలిపారు.

ఈ హైవేతో పాటుగా కృష్ణా జిల్లాలో మచిలీపట్నం పోర్టు నుంచి 65 నేషనల్ హైవే వరకు ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ఎంపీ చేసిన విజ్ఞప్తికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. రూ.350 కోట్లు మంజూరు చేయాలని కోరారు. నివేదికలు తెప్పించి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారిలో ఏడు అండర్‌పాస్‌లు, నాలుగు పైవంతెనలు ఉంటాయి. 65 జాతీయ రహదారి నుండి పోర్టుకు సరకు రవాణా చేయడానికి ఇది చాలా కీలకం అని చెబుతున్నారు. నేషనల్ హైవే 65 నుంచి సరకు రవాణా వాహనాలు పోర్టుకు తరలించడానికి, తిరిగి తీసుకెళ్లడానికి ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారే కీలకం అన్నారు ఎంపీ బాలశౌరి.

అలాగే గుడివాడ పరిధిలో రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఎంపీ బాలశౌరి కేంద్ర మంత్రి గడ్కరీని నిధుల మంజూరుకు విజ్ఞప్తి చేశారు. గుడివాడలో 216హెచ్ విస్తరణకు రూ.18.50 కోట్లు, 165, 216హెచ్ అనుసంధానానికి రూ.28.53 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించారు. మచిలీపట్నం, మంగినపూడి బీచ్‌ల మధ్య రహదారి విస్తరణకు కూడా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల వల్ల పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఎంపీ తెలిపారు.గుడివాడ పట్టణ పరిధిలో 216హెచ్ జాతీయ రహదారిని విస్తరించాలని ప్రతిపాదించారు. దీని కోసం ఈ వార్షిక ప్రణాళికలో రూ.18.50 కోట్లు అంచనా వేశారు. ఈ నిధులను మంజూరు చేయాలని గడ్కరీని కోరారు. ఇటు మచిలీపట్నం, మంగినపూడి బీచ్ మధ్య 11.07 కిలోమీటర్ల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టులన్నింటికీ గడ్కరీ సానుకూలంగా స్పందించి, వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఏపీకి సంబంధించిన నేషనల్ హైవేలపై కేంద్రం సానుకూలంగా స్పందించింది..

# అన్నదాత సుఖీభవ కింద రూ.26000..

ఏపీ: అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు రేపు విడుదల కానున్నాయి. చంద్రబాబు ప్రకాశం జిల్లా పర్యటనలో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు విడుదల చేయనున్నారు. తొలివిడతగా రూ.7000 రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయనున్నారు. అయితే ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నదాత సుఖీభవ పథకంపై విమర్శలు గుప్పించారు. ఈ పథకాన్ని సుమారు 30 లక్షల మంది రైతులకు ఎగ్గొట్టారన్న వైఎస్ షర్మిల..కేంద్రం వాటాతో సంబంధం లేకుండా ఎన్నికల్లో చెప్పిన విధంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రూ.20000 అందించాలని డిమాండ్ చేశారు.



ఏపీలో అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత నిధుల విడుదలకు రంగం సిద్ధమైంది. ఆగస్ట్ రెండో తేదీన అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ప్రకాశం జిల్లా పర్యటనలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు విడుదల చేయనున్నారు. తొలివిడత సాయం కింద కేంద్రం అందించే రెండు వేలతో కలిపి మొత్తం రూ.7000 రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తారు. కేంద్ర ప్రభుత్వం పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిపి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్రం ఏటా అందించే రూ.6000లకు మరో రూ.14000 కలిపి రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.20000 అందించనున్నారు.

అయితే అన్నదాత సుఖీభవ పథకంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల విమర్శలు గుప్పించారు. అది అన్నదాత సుఖీభవ కాదు.. అన్నదాత దుఖీఃభవ అంటూ సెటైర్లు వేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్రంతో సంబంధం లేకుండా రూ.20000 ఇస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు మాట తప్పుతున్నారంటూ వైఎస్ షర్మిల ఆరోపించారు.

"చంద్రబాబు గారు ఇచ్చేది అన్నదాత సుఖీభవ కాదు..అన్నదాత దుఃఖీభవ. సూపర్ సిక్స్ హామీల అర్హులు అందరికి కాదు..కొందరికే. రాష్ట్రంలో 76.07 లక్షల మంది రైతులుంటే.. కూటమి ప్రభుత్వం ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మంది రైతులనే. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం మందికే ఇస్తూ, తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టి, ఇప్పుడు సుఖీభవ పేరుతో సగం మంది రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు."

మరోవైపు అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చెప్పారన్న వైఎస్ షర్మిల.. తీరా గెలిచాక కేంద్రం ఇచ్చే రూ.6000తో ముడిపెట్టి నాలుక మడతేశారని విమర్శించారు. " కేంద్రం ఇచ్చే రూ.6000 పక్కన పెడితే రాష్ట్ర నిధుల నుంచి మీరిచ్చేది కేవలం రైతుకి రూ.14వేలే. ఆనాడు ప్రతిపక్షంలో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కేంద్ర పథకానికి రాష్ట్రానికి ఏం సంబంధం అని మాటల తూటాలు పేల్చారు. కేంద్రం నేరుగా రైతుల అకౌంట్లో వేస్తున్నప్పుడు మీరెలా ఇచ్చినట్లు చెప్పుకుంటారు అన్నారు? రెండు కలిసే సమస్యే లేదన్నారు. ఇన్ని మాటలు చెప్పి ఇప్పుడు మీరెందుకు కేంద్రం నిధులతో లింక్ పెట్టారు ? మీరిస్తామని చెప్పిన రూ.20 వేలకు కేంద్రం వాటాను ఎందుకు జోడించారు ?" అంటూ షర్మిల ప్రశ్నించారు.

మరోవైపు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చేముందు కేంద్రం వాటాతో కలిపి అని ఎందుకు చెప్పలేదంటూ వైఎస్ షర్మిల చంద్రబాబును ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ పథకం దేశంలో ఉన్న రైతులందరికి తప్పా కేవలం ఏపీకే కాదు కదా అని నిలదీశారు. సీఎం చంద్రబాబు వీటికి సమాధానం చెప్పాలని.. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుకు రూ.20వేలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అయితే వైఎస్ షర్మిల డిమాండ్ చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రూ.20000 ఇచ్చి.. దానికి కేంద్రం వాటా కూడా తోడైతే అర్హులైన రైతులకు ఏటా రూ.26000 అందే అవకాశం ఉంది.

# వారందరికి ప్రభుత్వ ఉద్యోగాలు..

ఏపీ: ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తూ చనిపోయిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2015 (డిసెంబర్ 31కు)కు ముందు చనిపోయిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇస్తారు. ఈ మేరకు ఆర్టీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఐదారు నెలలుగా కసరత్తు జరుగుతున్నా అడుగులు ముందుకుపడలేదు.. ఎట్టకేలకు ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే వీరిని ఉద్యోగల్లో నియమించనున్నారు ఆర్టీసీ అధికారులు. ఏపీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది.. కారుణ్య నియామకాలకు అనుమతి వచ్చింది. 2015 డిసెంబరు 31కి ముందు చనిపోయిన ఆర్టీసీ ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. 2020 జనవరిలో ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. అయితే అంతకముందు ఆర్టీసీలో పనిచేసి చనిపోయిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని 2022లో ఆదేశాలు ఇచ్చారు. అయితే గత ప్రభుత్వం 2016-19 మధ్య మరణించిన ఉద్యోగుల వారసులకు మాత్రమే కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చారు. తాజాగా ఆర్టీసీ యాజమాన్యం 2016కి ముందు మరణించిన ఆర్టీసీ ఉద్యోగుల వారసులకు కూడా కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశంలో కూడా నిర్ణయం తీసుకున్నారు. 'ప్రస్తుతం వీరి దరఖాస్తులు జిల్లాల్లో కలెక్టర్ల దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి.. వీటిని జిల్లా ఆర్టీసీ అధికారులు తీసుకొని.. వారి డిపోల పరిధిలో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, అసిస్టెంట్ మెకానిక్ లుగా నియమించాలి' అని ఉత్తర్వుల్లో ఆర్టీసీ యాజమాన్యం పేర్కొంది. త్వరలోనే కారుణ్య నియామాకాల కింద వీరందరికి ఉద్యోగులు కల్పించనున్నారు. ఇటీవల కూడా ఆర్టీసీలో కొందరికి కారుణ్య నియామకాలు చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 400 మందికిపైగా చనిపోయిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు దక్కనున్నాయని చెబుతు న్నారు. ఏపీఎస్ఆర్టీసీలో 2016కు ముందు చనిపోయిన ఉద్యోగుల వారసులు ఏళ్లతరబడి కారుణ్య నియామకాల కోసం వేచి ఉన్నారు. అయితే వారిలో కొందరికి వయసులో మినహాయింపు ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

గత ప్రభుత్వ హయాంలో 2016కు ముందు చనిపోయిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల్లో అవకాశం కల్పించాలని కోరారు. బాధితులు, ఉద్యోగ సంఘాలు ఎన్నోసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. అలాగే అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును కలిసి న్యాయం చేసేలా చూడాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కారుణ్య నియామకాలు చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటి, రెండు సందర్భాల్లో సమీక్ష చేసి తాజాగా నియామకాలకు ఉత్తర్వులు జారీ చేశారు.

# శ్రీవారికి హైదరాబాద్ భక్తుడి భారీ విరాళం..

తిరుమల: శ్రీవారిని దర్శించుకునే భక్తులు విరాళాలు, కానుకల్ని అందిస్తుంటారు. వీరిలో కొందరు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తారు.. టీటీడీ ఆ నిధుల్ని భక్తుల కోసం, సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేసింది. తాజాగా హైదరాబాద్‌కు చెందిన భక్తుడు భారీ విరాళాన్ని ఇచ్చారు.. ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఈ విరాళాన్ని ఇచ్చారు. ఈ మేరకు విరాళం ఇచ్చిన దాతను టీటీడీ అభినందించింది.

తిరుమల శ్రీవారిని ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు.. వారు స్వామివారికి కానుకల్ని, విరాళాలను అందిస్తుంటారు. బంగారం, వెండి, డబ్బుల్ని శ్రీవారికి కానుకలుగా ఇస్తారు.. కొందరు భక్తులు టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ట్రస్ట్‌లకు విరాళాలు అందజేస్తారు. కొందరు భక్తులు స్వామివారికి ఆభరణాలు కూడా తయారు చేయించి అందజేస్తుంటారు. తాజాగా హైదరాబాద్‌కు చెందిన పి శ్రీకాంత్ అనే భక్తుడు స్వామివారికి భారీ విరాళం అందజేశారు. ఆయన టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను టీటీడీ అడిషనల్ ఈవో అభినందించారు.

మూడు రోజుల క్రితం చెన్నైకు చెందిన భక్తుడు ఖరీదైన ఆభరణాలను కానుకలుగా అందజేశారు. ఏకంగా 2.5 కిలోల బరువుతో కూడిన శంఖం, చక్రాన్ని టీటీడీకి అప్పగించారు. బంగారం విలువ సుమారు రూ.2.4 కోట్ల విలువ ఉంటుందని చెబుతున్నారు. ఇటు హైదరాబాద్‌కు చెందిన భక్తుడు తిరుమల వెంకన్నకు రూ.2కోట్లు విరాళంగా ఇచ్చారు. తిరుమల శ్రీవారికి తిరుపతి, బెంగళూరుకు చెందిన భక్తులు భారీ విరాళాలు అందజేశారు. 'తిరుమల శ్రీవారి ఆలయం ముందు , మాడ వీధుల్లో ఇటీవల కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు (రీల్స్) చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. తిరుమలలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర ,అసభ్యకర చర్యలు అనుచితం. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం



కలిగిస్తున్నాయి. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. తిరుమలలో కేవలం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకే పరిమితం కావాలి. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత. టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించడమైనది. తిరుమల పవిత్రతను భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. తిరుమలలో అసభ్యకర వీడియోలు, వెకిలి చేష్టలతో రీల్స్ చేయకుండా తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం, పవిత్రతను కాపాడడంలో సహకరించాలి' అని భక్తుల్ని టీటీడీ హెచ్చరించింది.

'వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం 11-12 గం.ల వరకు శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తరువాత యాగశాల పూజ, ఉదయం 6.30 గంటలకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై శ్రీపట్టాభిరాముడు విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఇంట్లో 30 అడుగుల గొయ్యి తవ్వారు..

కోనసీమ: జిల్లాలోని ఓ గ్రామంలో ఉన్న ఇంటిలో 30 అడుగుల లోతున గొయ్యి తవ్వారు. అయితే అక్కడ పూజలు కూడా చేస్తుండటంతో స్థానికులు వెళ్లి ప్రశ్నించారు. అనంతరం వారందరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరు పూజలు నిర్వహించడానికి కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే గుప్త నిధుల కోసం ఇలా తవ్వినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విచిత్రమైన ఘటన జరిగింది.. ఓ ఇంట్లో ఏకంగా 30 అడుగుల గోతిని తవ్వడం కలకలం రేపింది. ఈ విషయం తెలిసి చుట్టుపక్కల జనాలు భయంతో వణికిపోయారు. కొత్తపేట మండలం వానపల్లి గాంధీ బొమ్మ కూడలి దగ్గర ఓ ఇంట్లో కొద్దిరోజులగా గొయ్యిని తవ్వుతున్నారు. ఏకంగా 30 అడగుల లోతు వరకు తవ్వేశారు. ముందు స్థానికులు ఆ గొయ్యి గురించి పట్టించుకోలేదు. అయితే నాలుగు రోజులుగా ఆ గోతిలో క్షుద్రపూజలు కూడా చేస్తున్నారు. అయితే స్థానికులకు అనుమానం వచ్చింది. అందరూ కలిసి మాట్లాడుకుని ఆ ఇంటిని చుట్టుముట్టారు. అక్కడ పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో సహా పూజా సామాగ్రి ఉండటాన్ని గమనించారు.ఆ ఇంట్లో క్షుద్రపూజలు చేస్తున్న ఆరుగురు అనుమానితులను పట్టుకుని ప్రశ్నించారు.. అనంతరం పోలీసులకు అప్పగించారు. వీరందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ ఇంట్లో క్షుద్ర పూజలు చేస్తున్న వ్యక్తులు ఎవరు.. ఈ పూజల వెనక ఉద్దేశం ఏంటి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. వానపల్లిలో ఈ క్షుద్రపూజల వ్యవహారం సంచలనంగా మారింది.. గ్రామంలో ఆందోళన నెలకొంది. అమలాపురానికి చెందిన ఓ వ్యక్తి పూజలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఇంటి యజమాని ప్రమేయం లేకుండా మాట్లాడటంతో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే గుప్త నిధుల కోసమే ఇలా గొయ్యిని తవ్వి ఉంటారని అనుమానిస్తున్నారు. మన దేశంలో టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందినా సరే ఇలా క్షుద్రపూజలు, గుప్తనిధుల తవ్వకాల పేరుతో మూఢ నమ్మకాలను నమ్మేస్తున్నారు. ఇటీవల కాలంలో గుప్తనిధులపై కొంతమందికి ఆశ కలిగి ఇలా ఎక్కడ పడితే అక్కడ తవ్వేస్తున్నారు. కొందరైతే ఏకంగా ఆలయాలను కూడా ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో గుప్త నిధుల తవ్వకాలు జరిపే ముఠాలు పోలీసులకు దొరికిపోయాయి.. అయినా సరే ఇప్పటికే కొందరు పద్ధతి మార్చుకోవడం లేదు గుప్తు నిధుల పేరుతో జనాలను నమ్మిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ఘటన కూడా జరిగిందని చెప్పాలి.

# నమోదు చేసిన కేసులో

ఏపీ: మంచు మోహన్‌బాబు, మంచు విష్ణులకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. 2019 నుంచి వెంటాడుతున్న కేసు కోర్టు కొట్టివేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం తిరుపతి-మదనపల్లె జాతీయ రహదారిపై ధర్నా చేసినందుకు ఈ కేసు నమోదైంది. ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సినీ నటులు మంచు మోహన్ బాబు, ఆయన కుమారుడు విష్ణులకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. గతంలో తమ విద్యా సంస్థకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ధర్నా చేసినందుకు వారిపై అప్పటి ప్రభుత్వం పెట్టిన కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు చంద్రగిరిలో 2019లో నమోదైన ఒక కేసులో ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్‌ను కొట్టివేసింది. ఈ కేసును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్‌లను కలిపి చదివినా, సెక్షన్లు ఎలా వర్తిస్తాయో అర్థం కావట్లేదని వ్యాఖ్యానించారు. ధర్నా సమయంలో ప్రజలకు హాని కలిగేలా వారు ఏమీ చేయలేదని కోర్టు అభిప్రాయపడింది.. వారు చట్టవ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడినట్లు చూపలేకపోయారని అభిప్రాయపడింది. ఈ మేరకు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం తీర్పును వెల్లడించింది. ఏపీ హైకోర్టు ఈ కేసును కొట్టేయడానికి నిరాకరించగా.. సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపి కొట్టేసింది. వీరిద్దర్ని 2019 నుంచి ఈ కేసు వెంటా డుతున్న సంగతి తెలిసిందే.. చివరికి ఊరట దక్కింది. 20 19 మార్చి 22న శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం మోహన్ బాబు, విష్ణు ధర్నా కు దిగిన ఘటన అప్పట్లో కలకలం రేపింది. ఈ నిరసన లో భాగంగా విద్యానికేతన్ విద్యా సంస్థల సిబ్బంది, విద్యార్థులతో కలిసి తిరుపతి-మదనపల్లె రోడ్డుపై ర్యాలీ చేశారు. ఈ ధర్నా కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని.. ఎన్నికలో నోటిఫికేషన్ రావడంతో.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత మోహన్‌బాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.. తమకు ఎన్నికల కోడ్ వర్తించదని, అయినా సరే తమపై కేసు నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తాము ఎవరికి ఇబ్బంది లేకుండా ధర్నా చేస్తే అన్యాయంగా కేసులు పెట్టారని కోర్టులో వాదనలు వినిపించారు. హైకోర్టు కేసుల్ని కొట్టేసేందకు నిరాకరించడంతో ఈ ఏడాది మార్చిలో మోహన్‌బాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.. మొత్తానికి ఈ కేసులో విముక్తి లభించింది.



# లారీ డ్రైవర్లకు రూ.4 లక్షల వరకు జరిమానా..

## ఏడు లారీలకు రూ.3,92,000 జరిమానా.. రోడ్డు, వంతెనలు దెబ్బ తినకుండా చర్య

అనకాపల్లి: మూడు రోజుల క్రితం అనకాపల్లి జిల్లాలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పయనీర్ కంపెనీకి వెళుతున్న లారీలను ఆపారు. ఓవర్ లోడుతో వెళుతున్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఆ ఏడు లారీను స్వాధీనం చేసుకున్నారు. అయితే తాజాగా ఈ లారీలకు ఎంవీఐ భారీగా జరిమానా విధించారు. ఈ లారీలు పయనీర్ కంపెనీకి ఓవర్ లోడ్‌తో వెళుతున్న విసయాన్ని తెలిసి కఠిన చర్యలు తీసుకున్నారు.

అనకాపల్లి జిల్లాలో లారీలకు భారీ జరిమానా విధించారు. నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి లోడ్ తీసుకెళుతున్నారని గుర్తించారు.. అందుకే ఎంవీఐ (మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్) జరిమానా విధించారని. మూడు రోజుల క్రితం ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు విశాఖపట్నం నుంచి నర్సీపట్నం వెళుతున్నారు. ఈ క్రమంలో మాకవరం మండలం రాజుపేట దగ్గర అధిక లోడుతో వెళుతున్న పెద్ద ట్రక్కుల్ని (లారీలు) గుర్తించారు. వెంటనే తన కారును ఆపి.. ఆ లారీలను అడ్డుకున్నారు.. ఇవ రాచపల్లిలో ఉన్న పయనీర్ కంపెనీకి ముడిసరుకు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు, రవాణశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడికి చేరుకున్నారు. ఓవర్ లోడ్‌తో వస్తున్న టిప్పర్ల కారణంగా తాళ్లపాలెం బ్రిడ్జితో పాటు రోడ్లు ధ్వంసం అవుతాయని స్పీకర్ ఆందోళన వ్యక్తంచేశారు. ఈ క్రమంలో పోలీసులు ఏడు లారీలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ లారీలను జరిమానాలు విధించడానికి నర్సీపట్నం రవాణా శాఖ అధికారులకు అప్పగించగా.. వారు లారీలను తనిఖీ చేసి, పరిమితికి ముడి సరకును రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో మొత్తం ఏడు లారీలకు రూ.3,92,000 జరిమానా విధించారు. మొత్తం మీద ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలను ఆపి.. ఓవర్‌లోడ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా, రోడ్డు, వంతెనలు దెబ్బ తినకుండా చర్య తీసుకున్నారు. తాళ్లపాలెం వంతెన ఇప్పటికే శిథిలావస్థలో ఉందంటున్నారు అయ్యన్నపాత్రుడు. ఇప్పుడు ఈ లారీలు అధిక లోడుతో వెళితే కూలిపోయే ప్రమాదం ఉందంటున్నారు. అనకాపల్లి దగ్గర రాచపల్లి వయా తాళ్లపాలెం మార్గంలో వంతెనలు బలహీనంగా ఉన్నాయి. అయితే పయనీర్ అల్యూమినియం పరిశ్రమకు ఓవర్లోడ్‌తో లారీలు వెళ్లడమే దీనికి కారణం అనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వాటిని పరిశీలించారు. తాజాగా నేరుగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ వ్యవహారంలో రంగంలోకి దిగడంతో పరిస్థితి మారిపోయింది. ఆ లారీల యజమానులు నిబంధనలు పాటిస్తాయా లేదా అన్నది చూడాలి.

# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!





అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అరెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండం మర్చిపోకండి.

రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..!




తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ఫ్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి.

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు.

ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..








సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..





చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్తా రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.

సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.





గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.

జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది



ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడు తుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.






గుండెకు మంచిది..

ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.

# వదులైన బట్టలు వేసుకుంటే..


ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు. వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది.



కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.




లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..







పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

# ‘కూలీ’ ప్రమోషన్లకు ఫిదా...





సాధారణ ప్రమోషన్లకు భిన్నంగా ‘కూలీ’ సినిమా టీం తీసుకున్న వినూత్న వ్యూహం ఇప్పుడు సంచలనంగా మారింది. అమెజాన్ డెలివరీ బాక్స్‌లపై రజనీకాంత్ లుక్‌తో కూడిన పోస్టర్లను ముద్రించడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ క్రియేటివ్ ఐడియాపై నెటిజన్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఐడియాతో సినిమాపై క్రేజ్ రెట్టింపు అయింది. ‘కూలీ’ ఆగస్టు 14న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ యూనిక్ ప్రమోషన్ మూవీ హైప్‌ను మరింత పెంచింది.సూపర్‌స్టార్ రజినీకాంత్ , లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తెరకెక్కిన ‘ కూలీ ’ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. సన్ పిక్చర్స్ సంస్థ సుమారు రూ.350 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తోన్న ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్ వంటి స్టార్లు నటిస్తున్నారు. లోకేష్ కనగరాజ్ సినిమాలంటే హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌కి ప్రసిద్ధి. ‘కూలీ’లో అంతకుమించి ఉంటాయని యూనిట్ చెబుతోంది. ఆగస్టు 14న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్, గ్లింప్స్, టీజర్ అంచనాలను మరింత పెంచేశాయి. ఇటీవల వదిలిన ‘మోనికా’ సాంగ్ ఇంటర్నెట్‌ని ఊపేస్తోంది. ఇక శనివారం (ఆగస్టు 2) నాడు ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఆగస్టు 14న ‘కూలీ’ చిత్రానికి పోటీగా ‘వార్ 2’ కూడా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు పెద్ద చిత్రాలు ప్రమోషన్లలో పోటీపడుతున్నాయి. అయితే ‘కూలీ’ టీమ్ చేసిన ఓ ప్రయోగం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సరికొత్త వ్యూహంతో బరిలోకి దిగిన ‘కూలీ’ టీమ్ అమెజాన్ డెలివరీ బాక్సులపై మూవీ పోస్టర్లను ముద్రించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమెజాన్ డెలివరీ బాక్సులపై ‘కూలీ’ పోస్టర్లను చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఇలాంటి యూనిక్ ఐడియా అసలు మీకు ఎలా వచ్చింది, వాట్ యాన్ ఐడియా సర్‌జీ.. అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అమెజాన్ బాక్సులను వీడియోలు తీసి వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేస్తున్నారు. అసలు ఇలాంటి ఐడియా వచ్చినందుకు మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నామంటున్నారు.



డైరెక్టర్ బాబీకి మెగాస్టార్ చిరంజీవి ఛాన్స్ ఇవ్వబోతున్నారన్న వార్తలు ఇప్పుడు నిజమవుతున్నాయి. చిరంజీవి 158వ చిత్రానికి బాబీ దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తారని అనుకున్నప్పటికీ, తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం కేవీఎన్ ప్రొడక్షన్స్ వారు నిర్మించనున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా సంయుక్త మీనన్ ఎంపికైందని వార్తలు వస్తున్నాయి. త్వరలో చిత్ర బృందం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనుంది. చిరంజీవి స్పీడ్ చూసి ఆయన అభిమానులు అవాక్కవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం వశిష్ట డైరెక్షన్లో ‘విశ్వంభర’, అనిల్ రావిపూడి డైరెక్షన్లో ఆయన నటిస్తున్నారు. ‘విశ్వంభర’ షూటింగ్ పూర్తికాగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇటీవలే డైరెక్టర్ ఈ కథని రివీల్ చేయడంతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. సోషియో ఫాంటసీ మూవీ కావడంతో గ్రాఫిక్స్‌కి ప్రాధాన్యత ఉంది. అందుకే వీఎఫ్ఎక్ష్ పనుల కోసమే ఏకంగా రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ సెప్టెంబర్‌లో గానీ, డిసెంబర్‌లో గానీ రిలీజయ్యే అవకాశాలున్నాయి. ఇక అనిల్ రావిపూడి డైరెక్షన్లో మరో మూవీ చేస్తున్నారు చిరంజీవి. ఇందులో నయనతార హీరోయిన్. శరవేశంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ చిత్రం ఇటీవలే

# లక్కీఛాన్స్ కొట్టేసిన బ్యూటీ


కేరళలో ఓ షెడ్యూల్ పూర్తిచేసుకుంది. చిరంజీవి 157వ చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు టాక్. ఈ రెండు సినిమాల తర్వాత బాబీతో చిరంజీవి సినిమా చేయనున్నట్లు కొద్దిరోజులుగా వార్తలొస్తున్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్ ఓకే అయినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై వై.రవిశంకర్, నవీన్ ఎర్నేని నిర్మించనున్నట్లు వార్తలు రాగా.. తాజాగా ప్రాజెక్టు చేతులు మారినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. ‘భీమ్లా నాయక్’తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంయుక్త...ఆ తర్వాత డెవిల్, విరూపాక్ష, బింబిసార, సార్ వంటి చిత్రాలతో హిట్లు అందుకుంది. ప్రస్తుతం బాలకృష్ణ సరసన ‘అఖండ 2’లో నటిస్తోంది. ఈ మధ్యకాలంలో బాలయ్యతో కలిసి ఓ జ్యుయెల్లరీ ప్రకటనలోనూ కనిపించింది. చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందంటే సంయుక్త మీనన్ పంట పడినట్లే.

# ఆస్పత్రిలో చేరిన సీనియర్ నటి..



ప్రముఖ నటి రాధికా శరత్‌కుమార్ ఆస్పత్రిలో చేరారన్న వార్త సినీ ప్రియులను కలవరానికి గురిచేస్తోంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఆమె రెండు రోజుల క్రితం చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు వార్తలొస్తున్నాయి. దీంతో రాధికకు ఏమయ్యిందా అని ఆమె అభిమానులు ఆరా తీస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. తీవ్ర జ్వరంతో బాధపడుతోన్న రాధిక ఆస్పత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోగా డెంగ్యూ అని తేలింది. దీంతో వెంటనే ఆస్పత్రిలో చేరాలన్న డాక్టర్ల సలహా మేరకు ఆమె అడ్మిట్ అయ్యారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నా.. పూర్తిగా నయం అయ్యేవరకు ఆస్పత్రిలోనే ఉండాలని డాక్టర్లు సూచించారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి వర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. రాధిక ఆస్పత్రిలో చేరారన్న వార్త బయటకు రావడంతో ఆమె అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆమె త్వరగా కోలుకోవాలంటూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే రాధిక అనారోగ్యం గురించి, ఆస్పత్రిలో చేరడం గురించి ఆమె కుటుంబసభ్యులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ విషయం తెలియగానే కొందరు సెలబ్రెటీలు ఫోన్ చేసి కుటుంబసభ్యులను పరామర్శిం చారట. అలనాటి ప్రముఖ తమిళ నటుడు ఎంఆర్ రాధా కుమార్తెనే రాధిక. 1963 ఆగష్టు 21న చెన్నైలో ఆమె జన్మించారు. తమిళంతో పాటు తెలుగు లోనూ అనేక చిత్రాల్లో నటించి అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణ, చిరంజీవి వంటి అగ్రహీరోల చిత్రాల్లో నటించి మెప్పించారు.

# దుమ్మురేపిన కలెక్షన్స్..



విజయ్ దేవరకొండ నటించిన ‘కింగ్డమ్’ సినిమా జూలై 31న గ్రాండ్‌గా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. భారీ హైప్‌తో విడుదలైన ఈ చిత్రం తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో ?18 కోట్ల గ్రాస్, అమెరికాలో 1.1 మిలియన్ (అంటే సుమారుగా ?8 కోట్లు) వసూలయ్యాయి. దీంతో కలెక్షన్ల పరంగా విజయవంతంగా దూసుకెళ్తున్న కింగ్‌డమ్ సినిమా ?110 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను అందుకునే దిశగా భారీ ఓపెనింగ్స్‌తో సాగుతోంది.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్లో తెరకెక్కిన మూవీ ‘కింగ్‌డమ్’ జులై 31 ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్నిసితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుథ్ సంగీతం అందించాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. చాన్నాళ్ల తర్వాత విజయ్ దేవరకొండకి హిట్ వచ్చిందంటూ ఆయన ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ ప్రేయసి రష్మిక మందానా కూడా ‘మనం కొట్టినం’ అంటూ పోస్ట్ చేయడం.. దానికి విజయ్ రిప్లయ్ ఇవ్వడం వైరల్ అయింది. విజయ్ దేవరకొండ ఇటీవల కాలంలో వరుస పరాజయాలతో ఢీలా పడినా ‘కింగ్‌డమ్’పై మంచి బజ్ క్రియేట్ అయింది. దానికి తగినట్లు గానే అడ్వాన్స్ బుకింగ్స్‌కూడా గట్టిగానే జరిగాయి. ఇక యూఎస్‌లో ప్రీమియర్ షోలు వేయగా అక్కడా భారీగా టిక్కెట్లు తెగాయి. దీంతో ‘కింగ్‌డమ్’ మూవీ తొలిరోజు ఎంత కలెక్ట్ చేస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. సాక్నిల్క్ వెబ్‌సైట్ అంచనాల ప్రకారం... ‘కింగ్‌డమ్’ మూవీ తొలిరోజు రూ.15.5 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. సుమారు రూ.30 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనే మొదటిరోజు రూ.18 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు టాక్. ఇక యూఎస్‌లో మొదటి రోజు మిలియన్ మార్క్ దాటేసి 1.1 మిలియన్ డాలర్స్ గ్రాస్ సాధించినట్లు తెలుస్తోంది.

# ఆమె వల్ల ప్రమాదమే

జులాయి, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, యశోద, హిట్.. చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి కల్పిక గణేష్ ఇటీవల తరచూ వార్తల్లోకి ఎక్కుతున్న సంగతి తెలిసిందే. గతంలో ప్రిజమ్ పబ్‌లో ఆమె ప్రవర్తించిన తీరు కేసుల వరకు వెళ్లింది. పబ్ సిబ్బందిపై దుర్భాషలు ఆడుతూ ఆమె చేసిన రాద్ధాంతం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. పోలీసులు ఎదుటే ఆమె రెచ్చిపోతూ నానా హంగామా చేసింది. ఆ వ్యవహారంలో పబ్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కల్పికపై కేసు నమోదు చేశారు. అయితే తాజాగా హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్ట్‌లోనూ ఆమె అలాగే ప్రవర్తించింది. రిసార్ట్ మేనేజర్‌తో పాటు సిబ్బందిపైనా బూతులు తిడుతూ రచ్చ రచ్చ చేసింది. అసలు ఆమె ఎందుకు అలా ప్రవర్తిస్తుందో తెలియక అక్కడున్న వారంతా నోరెళ్లబెడుతూ చూస్తూ ఉండిపోయారు. అయితే రిసార్ట్ సిబ్బంది తనను డ్రగ్ అడిక్ట్ అంటూ తిట్టారని, సిగరెట్ కావాలని అడిగితే పట్టించుకోలేదని ఆమె చెప్పుకొచ్చింది. తాను ప్రశాంతత కోసం అక్కడికి వెళ్తే మనశ్శాంతి లేకుండా చేరారని మండిపడుతూ అక్కడి వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అయితే ఆమె ప్రవర్తన చూసిన నెటిజన్లు.. నీకు పిచ్చి పట్టినట్లు ఉంది మంచి డాక్టర్‌కి చూపించుకో అంటూ కామెంట్ల వర్షం కురిపించారు. ఇటీవల కల్పిక గణేష్ ప్రవర్తన చూసినవారంతా ఆమె మానసిక ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా దానికి ఊతమిస్తూ ఆమె తండ్రి సంఘవార్ గణేష్ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. తన కుమార్తెకి మెంటల్ డిజార్డర్ ఉందని, ఆమె వల్ల కుటుంబసభ్యులకు, ప్రజలకు ప్రమాదముందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ఆమె రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిందని, రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పిస్తే అక్కడ ఉండకుండా తిరిగొచ్చేసిందని తెలిపారు.

# వణికిపోయా



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవలే ‘హరిహర వీరమల్లు’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.70 కోట్ల కలెక్షన్లు సాధించి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం వీకెండ్ ముగిసేసరికి చతికిలపడింది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఈ చిత్రం అద్భుతంగా ఉందని అంటే.. యాంటీ ఫ్యాన్స్ మాత్రం డిజాస్టర్ అంటూ తెగ ప్రచారం చేశారు. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించిన నటించిన వెంకట్ తన రోల్ గురించి తాజాగా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ‘సీతారామ కళ్యాణం చూద్దాం రండి’ చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఆయన.. అన్నయ్య, ఆనందం, శివరామరాజు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత సరైన కథలు ఎంపిక చేసుకోలేకపోవడంతో ఫ్లాపులు ఎదుర్కొని ఇండస్ట్రీకి దూరమయ్యారు. చాలాకాలం తర్వాత ఇటీవల వచ్చిన ‘ఇచ్చట వాహనములు నడుపరాదు’ చిత్రంలో కీలక పాత్ర ద్వారా రీఎంట్రీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ‘ఓజీ’లో కీలక పాత్రలో నటిస్తున్న వెంకట్.. అందులో ఓ సన్నివేశంలో నటించడానికి ఎంతో భయపడ్డారట. “ఓజీ’ మూవీలో ఓ సీన్‌లో నేను పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలి. డైరెక్టర్ సుజీత్ ఈ విషయం చెప్పగానే నేను షాకయ్యా. ఆయన్ని తాకడమే పెద్ద విషయం అలాంటిది మీరు ఏకంగా కాలర్ పట్టుకోమంటున్నారు. ఆయన ఫ్యాన్స్ ఊరుకుంటారా అని డైరెక్టర్‌తో అన్నాను. అందుకు సుజీత్ స్పందిస్తూ.. ఏం చేస్తారో నాకు తెలీదు మీరే ఆయన్ని ఒప్పించి కాలర్ పట్టుకోవాలన్నారు. నేను భయం భయంగా పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్లి ఓ సీన్‌లో మీ కాలర్ పట్టుకోవాలి. మీకు ఓకేనా అని అడిగారు. దాంట్లో ఏముంది డైరెక్టర్ ఎలా చెబితే అలా చెయ్ అని నన్ను ప్రోత్సహించారు’ అని చెప్పుకొచ్చారు వెంకట్.

పవన్ కళ్యాణ్ నటించిన ‘ఓజీ’ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కాబోతుంది. ఇందులో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఈ మూవీకి సంబంధించి ఆగస్టు 2న ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ‘కోపంలో పుట్టి, పోరాటానికే సిద్ధమయ్యాడు. అతను చివరి పేజీ రాయడానికి తిరిగి వచ్చాడు. ఫైరింగ్ మూమెంట్’ అంటూ మొదటి పాట అప్‌డేట్ రావడంతో పవన్ ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# దక్కిన భాగ్యం..



సినీ ఇండస్ట్రీలో సక్సెస్ ఒక్కటే మాట్లాడుతుంది. అందుకే ఏ హీరో హీరోయిన్ అయినా సక్సెస్ ఫుల్ గా లాంచ్ అవ్వాలనే కోరుకుంటారు. హీరోలకు డెబ్యూ మూవీ ఫ్లాప్ అయినా పర్వాలేదు కానీ, హీరోయిన్లకు మొదటి సినిమా పరాజయం పాలైందంటే కెరీర్ ముందుకు సాగడం కష్టం అవుతుంది. ఒక్క సినిమాకే ఐరన్ లెగ్ అనే ముద్ర వేసి, అవకాశాలకు దూరం చేస్తుంటారు. అయితే అందాల భామ భాగ్యశ్రీ బోర్సే విషయంలో మాత్రం పూర్తి విరుద్ధంగా జరిగింది. ఫస్ట్ మూవీ డిజాస్టర్ గా మారినప్పటికీ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది.‘మిస్టర్ బచ్చన్’ సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది భాగ్యశ్రీ బోర్సే. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా ఫెయిల్ అయింది. అయినప్పటికీ ఆమె అందానికి, హావభావాలకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. గ్లామర్ కు లక్ కూడా తోడవ్వడంతో వెంటనే మరికొన్ని సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది. ప్రతిసారి అదృష్టం కలిసిరాదు కాబట్టి, రెండో చిత్రంతో కచ్చితంగా సక్సెస్ అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి టైంలో కింగ్డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది భాగ్యశ్రీ.

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కింగ్డమ్. సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. గురువారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాకి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. తొలి రోజు మంచి వసూళ్లను రాబట్టినట్లుగా ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. శుక్రవారం కూడా ఆక్యుపెన్సీ బాగుంది. ట్రెండ్ చూస్తుంటే బాక్సాఫీస్ దగ్గర వీకెండ్ లో మంచి నంబర్స్ నమోదవుతాయని అంచనాలు వేస్తున్నారు. దీంతో విజయ్‌తో పాటుగా భాగ్యశ్రీ ఖాతాలో హిట్టు పడినట్లయింది. కాకపోతే కింగ్డమ్ సినిమాలో భాగ్యశ్రీ పాత్రకు పెద్దగా స్క్రీన్ స్పేస్ లభించలేదు. హీరోయిన్ కు తక్కువ క్యారెక్టర్ ఆర్టిస్టు ఎక్కువ అనే విధంగా ఆమె రోల్ ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని నిర్మాత నాగవంశీ దగ్గర ప్రస్తావిస్తే, ‘కింగ్డమ్’ పార్ట్-2లో ఆమెకు ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఉంటుందని తెలిపారు. ఎలా అయితేనేం మిస్టర్ బచ్చన్ గాయాలను మరిచిపోడానికి, తనపై నెగెటివ్ సెంటిమెంట్ రాకుండా ఉండటానికి భాగ్యశ్రీకి విజయ్ దేవరకొండ సినిమా హెల్ప్ చేసిందనే అనుకోవాలి. భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం రామ్ పోతినేని సరసన ‘ఆంధ్ర కింగ్ తాలూకా’.. దుల్కర్ సల్మాన్‌తో ‘కాంత’ సినిమాలలో హీరోయిన్‌గా నటిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,